# ఒకటి రెండు మూడు

ప్రతాప రవిశంకర్




**ఉద్యోగరీత్యా** మూడు నెలల క్రితం విజయవాడ వెళ్ళాను. విజయవాడ నాకు బాగానే తెలుసు. నా పని ఆ రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తయ్యింది. ఆ తర్వాత వెనక్కు తిరిగి మా ఊరికి వెళ్ళిపోదా మనుకున్నాను కాని, వెళ్ళ బుద్ధికాలేదు. ఇంతదూరం వచ్చి సినిమా చూడకుండా వెళ్ళిపోవటమా అనిపించింది. వెంటనే ఓ మంచి సినిమాను సెలెక్టు చేసుకుని శైలజ థియేటర్‌కు వెళ్ళాను.

ఊహించినట్టుగానే సినిమా బావుంది. వదిలేసరికి అయిదున్నర అయింది. బయటకు వచ్చి బస్సు డిపోకి వెళ్ళిపోదామనే ఆలోచనలో ఉన్నప్పుడు సరిగ్గా నా పక్కనుంచి వెళుతున్న స్కూటర్ నా దగ్గర ఆగిపోయింది. తల తిప్పి చూస్తే దానిమీద కూర్చున్న సూర్యారావు కనిపించాడు.

"నువ్వా!" అన్నాను ఆశ్చర్యంగా.

"అవును. సినిమానించేనా?" అ నడిగాడు.

తల ఊపాను.

"నేనుకూడా వచ్చాను... దీనికే. మరి నీవు కనిపించలేదేం?" అన్నాడు.

"రష్‌గా ఉందికదా...ఇంటికేనా వెళ్ళడం" అన్నను.

"అవును. రెండేళ్ళయ్యింది ఈ ఊళ్ళో బిజినెస్ మొదలు పెట్టి. నువ్వు ఒక్కసారి కూడా కలవే లేదే" అన్నాడు.

నవ్వాను, ఏం చెప్పాలో తెలీక.

సూర్యారావు డిగ్రీలో నా క్లాసుమేటు. అతనికి బాగా ఆస్తి ఉంది. అంతేకాకుండా మూ డేళ్ళక్రి

తం ఇంకొంత ఆ ్స్తితో ఓ అమ్మాయి అతని భార్య అయింది. వెంటనే అతను గా ్స స్టవ్‌ల బిజినె ్స ఒకటి మొదలు పెట్టాడు. ఈ విషయాలన్నీ నాకు తెలుసు... ఇంకో ఫ్రెండ్ ద్వారా!

"చాలా రోజులకు కలిశావ్. మా ఇంటికి వెళదాం, స్కూటర్ ఎక్కు" అన్నాడు సూర్యారావు.

"ఇప్పుడు కాదులే, రాత్రికి ఇల్లు చేరా లి" అన్నాను.

"అలా కుదరదు. ఈ పూట నువ్వు నా ఆతిథ్యం పొందక తప్పదు. కాకపోతే నువ్వు పదకొండు గంటలకు లా ్స్ట బస్సుకు వెళ్ళొచ్చు" అన్నాడు.

అతనంత గట్టిగా చెప్పినతర్వాత కాదనలేకపోయాను. అతనితో స్కూటరు- మీద వెళ్ళాను.

స్కూటరు ఓ చిన్న మేడలోకి వెళ్ళింది. ఆ మేడ చాలా అందంగా ఉంది. అధునాతనంగా ఉంది. చుట్టూ ఫాషన్‌గా, ఎత్తు తక్కువగా ఉన్న కాంపౌండ్ వాల్, లోపల దానికి రెండు వైపులా రంగురంగుల పువ్వుల చెట్లు. అక్కడక్కడ రంగుల దీపాలు.

వాకిళ్ళకీ, కిటికీలకీ ఖరీదయిన కర్టెన్‌లు వేల్లాడుతున్నాయి.

అక్కడే నిలబడి చూస్తుంటే సూర్యారావు- "ఎలా ఉంది మన మేడ?" అన్నాడు గర్వంగా.

"బావుంది" అన్నాను.

"ఇది నా సొంతం. ఇందులో ఎవరికీ భాగంలేదు" అన్నా డతను మళ్ళీ.

ఆ తర్వాత అతను మేడలో అణువణువునీ నాకు చూపించాడు. ఆ మేడలో ఉన్న ప్రతి వస్తువు గురించీ నాకు వివరించి చెప్పాడు.

గది గోడలకు ఖరీదయిన ఆయిల్ పెయింటింగ్స్ నాకు కనిపించాయి. అందమయిన, ఖరీదయిన ఫర్నిచర్.

ప్రతి వస్తువునీ నాకు చూపించి సూర్యారావు అది ఎలా ఉన్నదీ అడిగాడు. అత నలా తన ఇంట్లో ప్రతి భాగాన్నీ చూపటంలో అతనికి నా మీద ఉన్న అభిమానంకంటే తన గొప్పతనం నాకు తెలియపరచటమే ముఖ్యమని నాకు అనిపించింది.

సూర్యారావు పనిమనిషితో నాకు చల్లని పానీయాలను వద్దన్నా నాలుగయిదుసార్లు తెప్పించి ఇచ్చాడు.

తర్వాత భోజనాలు.

భోజనా లప్పుడు సూర్యారావు అతని భార్యతో నేను అంత ఖరీదయిన డైనింగ్ టేబిల్ ముందు కూర్చుని భోజనం చెయ్యటం నాకు కొంచెం బాధగానే అనిపించింది.

వంట చాలా బావుంది.

అన్నీ పింగాణీ పాత్రలు.

"ఇవి మన దేశంలోవి కాదు. జపాన్ నుంచి తెప్పించాను. ఎలా ఉన్నాయి?" అ నడిగాడు అతను.

ఇబ్బందిగానే."బావున్నాయి" అన్నాను.

అతను గర్వంగా తన భార్యకే ్స చూశాడు."ఈ డైనింగ్ టేబిల్ రెండువేలు పైన అయింది" అన్నా డతను మళ్ళీ.

తల ఊపాను ఇబ్బందిగానే.

అతనలా ప్రతి వస్తువు గురించీ అలా గొప్పగా చెబుతుంటే అతని ఇంట్లో భోజనం చెయ్యటానికి నేను పనికిరానేమో అనిపించింది.

వంట మనిషి ఏదో వడ్డించబోతే వద్దంటూ చెయ్యి అడ్డు పెట్టాను.

"వద్దనకు. పోతే దొరకదు. ఇదికూడా మన వంట కాదు" అన్నాడు సూర్యారావు నవ్వుతూ.

ఇక నేను తట్టుకోలేక పోయాను. అతనితో కలి ్స అతని ఇంటికి ఎందుకు వచ్చానా అనిపించింది.

భోజనం పూర్తవగానే అతని దగ్గర, అతని భార్య దగ్గర సెలవు తీసుకుని రాత్రి పది గంటల వేళ ఆ మేడలోనించి బయటపడ్డాను.

రోడ్డు మీద నడుస్తున్నానన్న మాటేగానీ, నా మనసంతా అదోలా అయిపోయింది. అశాంతితో నిండిపోయినట్టు ఫీలయ్యాను. ఏదో వెలితి.

ఎంత వద్దనుకున్నా సూర్యారావుతో నన్ను పోల్చుకోకుండా ఉండలేక పోయాను. సూర్యారావు,నేను కాలేజీలో కలి ్స చదివాము. కాని,కాలేజీ వదిలిన తర్వాత ఈ రోజున అతని జీవితానికీ, నా జీవితానికీ ఎంతో దూరం కనిపించగానే నాకు బాధ కలిగింది. అతనికంటే నేను కింద మెట్టులో ఉన్నాననే విషయం నాకు గుర్తుకొచ్చినప్పుడు ఎందుకో నాకు మనసు విలవిల్లాడిపోయింది.

ఇంటికి వెళ్ళానన్న మాటేగానీ, ఆ రాత్రి నాకు నిద్ర రాలేదు. కళ్ళముందు సూర్యారావు మేడ, అతను అనుభవిస్తున్న సుఖం నన్ను నిద్రపోనివ్వలేదు. నే నెంత చిన్న వాడినో నాకు ఎవరో పదే పదే చెప్పినట్టు అనిపించింది.

ఇది మూ డు నెల్ల క్రితం జరిగిన కథ.

ఇక ఓ వారం రోజుల క్రితం జరిగిం దేమిటంటే-

నా సొంత పనిమీద విజయవాడ వెళ్ళవల ్స వచ్చింది. సెలవు దొరక్కపోయినా ఎలాగో సంపాదించి మరీ సాయంత్రం వేళకు వెళ్ళాను. ఇంత కష్టపడి వెళితే అసలు పని జరగలేదు. ఆ రాత్రి ఇంటికి వెళ్ళి మరు రోజు రావటం నాకు ఇష్టంలేదు. నాకు వెంటనే సూర్యారావు గుర్తుకొచ్చాడు కాని, అతని ఇంటికి వెళ్ళటానికి మనస్కరించలేదు.



నే నిలా ఆలోచిస్తున్న సమయంలో నాకు సడన్‌గా రోడ్డుమీద వెళుతున్న మనోహరరావు కనిపించాడు. అతనుకూడా నన్ను చూశాడు. దగ్గరకు వచ్చి పలకరించాడు. అతను,నేను ఇంటర్మీడియట్ కలి ్స చదువుకున్నాం. మంచి స్నేహం ఉంది. ఇంటర్ తరవాత చదవటానికి శక్తిలేక మనోహరరావు చదువు ఆపేశాడు.

విషయం తెలుసుకుని, "మా ఇల్లు ఇక్కడకు దగ్గరే, వెళదాం" అన్నాడు అతను.

వెంటనే బయలుదేరాను.

అతను ఓ మెడికల్ షాపులో పనిచేస్తున్నాడట. పెళ్ళయ్యిందికూడా.

ఇంట్లో అతని తల్లి, భార్య,ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు.

ఇల్లు బాగా చిన్నదిగా ఉంది గానీ బయట బాగా ఖాళీ ప్రదేశం ఉంది.

ఇద్దరం చిన్నప్పటి కబుర్లు చెప్పుకున్నాం- ఎనిమిదిన్నర వరకూ.

"నువ్వు కనిపించినందుకు నా కెంతో సంతోషంగా ఉంది" అన్నాడు మనోహరరావు ఆప్యాయంగా.

నాకూ ఎంతో సంతోష మయ్యింది ఆ మాటతో. వాళ్ళ ఇంట్లో అందరూ నా పట్ల ఎంతో ఆదరణ చూపించారు.

భోజనాలకు కూర్చున్నాము.

విస్తట్లో వడ్డించింది అతని తల్లి. భోజనం చేస్తూనే అతని ఇంటిని పరిశీలనగా చూశాను. రెండు చిన్న చిన్న గదులు. అవికూడా మ ్సబారి ఉన్నాయి. గాలి రావటం లేదు. గది గోడలకు రెండు పాత కాలెండర్లు. ఒక ఇనుప పెట్టె. దండెం మీద వేలాడుతున్న బట్టలు. ఇంట్లో ఏ సామానూ కనిపించలేదు. ఒకే ఒక్క మంచం కనిపించింది.

మనోహరరావు తల్లి వడ్డిస్తూ..."మా ఇంట్లో భోజనం చెయ్యటం మీ లాంటి వాళ్ళకు కష్టమే. ఏదో మాకు ఉన్నంతలో..." అన్నది బాధపడుతూనే.

"అయ్యో! అదేం మాట" అన్నాను.

అమె అలా అనటం నాకు ఎంతో గొప్ప తృప్తినిచ్చింది. ఆమె అలా అన్నదంటే వాళ్ళ కంటే నేను ఓ మెట్టు పైనే ఉన్నట్టు లెక్క.

సూర్యారావుకంటే కొన్ని మెట్లు కింద ఉన్నాననుకుంటే ఎంతో బాధ కలిగింది. మనోహరరావు కంటే ఓ మెట్టు పైనే ఉన్నాననుకుంటే గొప్ప శాటి ్సఫాక్షన్ కలిగింది.

అతనితో పోల్చుకున్నప్పుడు నే నెంత మెరుగయిన ్స్థితిలో ఉన్నానో తెలి ్సంది. ఇప్పుడు నాలో ఎటువంటి వెలితీ లేదు. ఏదో గొప్ప నిండుదనం.

ఆ రాత్రి ప్రశాంతంగా నిద్రపోయాను బయట మంచం మీద పడుకుని.

మనోహరరావు ఇంట్లో భోజనంచే ్సన తర్వాత నాకు ఒక్క విషయం బోధపడింది పూర్తిగా. మనిషికి తన పైవాడిని చూ స్తే అసంతృప్తి; కింద ఉన్న వాడినే చూ స్తేనే తృప్తి.

నేను సూర్యారావుకీ-మనోహరరావుకీ మధ్య ఉన్నాను...అంటే నేను రెండో తరగతి వాడ్ని-మిడిల్ క్లాసు వాడ్ని! నాకు తలెత్తి పైకి చూసుకోవటం ఇష్టం ఉండదు. తల దించి కిందికి చూడట మంటేనే ఇష్టం. ఎందుకంటే? చెప్పాను గదా... అందుకే! ★